జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం



నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

ఆదివారం | 3 | మార్చి | 2024 పేజీలు: 8

## లక్ష్యసాధన దిశగా విద్యార్థులు ఏర్పరుచుకోవాలి

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

2






# మహిళా రక్షణలో షి టీమ్స్ బృందాలు

- అడుగడునా నిఘా కళ్లతో షీ టీం బృందాల పర్యవేక్షణ
- ఫిర్యాదుల స్వీకరణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం
- జిల్లా పరిధిలో ఫిబ్రవరి నెలలో మొత్తం 17 ఫిర్యాదులకు పరిష్కారం
- మహిళలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా యస్.పి చందనా దీప్తి



నల్లగొండ మార్చి 02(ప్రజాజ్యోతి): నల్లగొండ షీ టీమ్ పోలీస్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ ఉన్నాయి అని జిల్లా యస్పి చందనా దీప్తి తెలిపారు. నల్లగొండ షీ టీమ్స్ బృందాలు రక్షణ కల్పించే విషయంలోనే కాక మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవ సరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ..మిగతా 2లో

## పేదల సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

2





## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్

మార్చి 02అడ్డగూడూరు ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి,గట్టుసింగారం గ్రామాల్లో 40లక్షల అంచనా వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణానికి శంఖుస్థాపన గావించిన తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అదేవిధంగా 10లక్షల వ్యయంతో కోటమర్తి హనుమాన్ వాడలో సీసి రోడ్ల నిర్మాణానికి శిల ఫలకం వద్ద భూమి పూజ చేశారు.కోటమర్తిలో అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యంతో అడ్డగూడూరు పరిసర ప్రాంత గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఈ ప్రాంత బిడ్డను అన్ని సమస్యలను ..మిగతా 2లో



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్

మొదటి పేజీ తరువాయి...

తెలిసినవాడను కాబట్టే పదేళ్ల టిఆర్ఎస్ పాలనకు కర్రు కాల్చి వాత పెట్టి సాగనంపిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సాగునీరు లేక బిక్కేరు ప్రాంత రైతులు చేతి బోర్లు వట్టిపోయి ఎద్దడి ఏర్పడుతుందని రైతు సమస్యలను ముందే తెలుసుకొని ప్రగతి నగర్ ట్రేలాండ్ కాలువ ద్వారా ఎస్సారెస్పీ నీటిని సొంత ఖర్చులతో కాలువ పూడిక తీయించి బిక్కేరుకు మళ్ళించినట్లు తెలిపారు.అనంతారం,కోటమర్తి,మాచిరెడ్డిపల్లి,ఈటూరు ధర్మారం,లక్ష్మీదేవికాల్వ,గ్రామాల రైతులకు కొంత మేరకు వ్యవసాయానికి ఊరట లభిస్తుందని భూగర్భ జలాలు పెరుగుతాయని రైతు బిడ్డగా రైతు గోడును అర్థం చేసుకొని నీటి విడుదల చేయించినట్లు తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సాయశక్తుల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యంతో తన వంతు కృషి చేస్తానని సహజ వనరుల దోపిడిని సహించేది లేదని ఇటీవల కొందరు సాంఘిక మాధ్యమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై,తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇసుక తరలింపుకు పూర్తి వ్యతిరేకమని తెలియజేశారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే చుట్టుపక్కల ప్రాంతాలకు రవాణా సౌకర్యం ఎంతో అవసరమని నూతన రోడ్ల నిర్మాణాలకు అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలిపారు కోటమర్తి గ్రామస్తులు ఎమ్మెల్యే సామేలను పలు అభివృద్ధి పనులు కావాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అంచలంచలుగా ఒక్కొక్కటి పూర్తి చేసుకోవడానికి నిధులు తీసుకురావడానికి పూర్తిగా సహకరిస్తారని హామీ ఇచ్చారు.కనీవిని ఎరగని రీతిలో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి ఆదరించిన ప్రజానీకానికి జీవితకాలం రుణపడి ఉంటానని ప్రత్యేక కృతజ్ఞతలు ఎమ్మెల్యే సామేల్ తెలియజేశారు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో యువత కాంగ్రెస్ పార్టీలో చేరగా వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్,టీపీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి,ఎంపిటిసి పాశం యాదమ్మ,సింగిల్ విండో డైరెక్టర్లు కొప్పుల నిరంజన్ రెడ్డి,వేముల బిక్షం,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమన్న గౌడ్,రాజు చారి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ,వల్లంబట్ల రవీంద్రావు,జోజి,లక్ష్మయ్య,పాండు,విద్యాసాగర్,సోమిరెడ్డి,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆయా శాఖల అధికారులు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణలో షి టీమ్స్ బృందాలు

మొదటి పేజీ తరువాయి...

డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్దతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నా యనీ తెలిపారు. నల్లగొండ జిల్లా పరిధిలో పాఠశాల లు, కళాశాలల విద్యార్థినులకు, మహిళా ఉద్యోగులకు మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.

ఫిబ్రవరిలో నెలలో మొత్తం పిర్యాదుల వివరాలు

1.మొత్తం పిర్యాదుల పరిష్కారం 17 (2).పెట్టీ కేసు 11(3).కౌన్సిలింగ్ మరియు వార్నింగ్ ఇచ్చిన పర్సన్స్ 13,(4). హాట్ స్పాట్స్ విసిటింగ్ 88, (5).అవేర్నెస్ ప్రోగ్రామ్స్ 30 జిల్లా ప్రజలు ఈ క్రింది సమాచారం తెలిస్తే సమాచారం అందించగలరు

1) చైల్డ్ మారేజ్ ల గురించి సమాచారము తెలిసిన, 2) గర్భస్థ శిశువులను అబార్షన్ చేయించుకోవడము చేస్తున్నారని తెలిసిన, 3)చిన్న ఆడపిల్లలను అమ్ముకోవడము తెలిసిన, 4) లింగ నిర్ధారణ హస్పిటల్ వాళ్ళు చేస్తున్నారని తెలిసిన, 5) మైనర్ బాలికల మీద లైంగికంగా వేదింపులు జరుగుతున్నా, 6) మహిళల పైన మీద లైంగిక వేదింపులు జరుగుతున్నా, 7) ఎవరైనా గంజాయి




మరియు మత్తుపదార్ధాలు అలవాటు ఉండి మీ ఇంటిపక్కలలో మీ వీధిలో మీకు ఇబ్బందులకి గురిచేస్తే లేదా గురిచేస్తారని అనుమానము ఉన్న ఈ క్రింది ఫోన్ నెంబర్లు కి సమాచారం అందించగలరు. జిల్లా ఎస్పీ, 8712670200, షీ టీమ్ నల్లగొండ %--%8712670235 , షీ టీమ్ మిర్యాలగూడ యస్ ఐ కోటేష్ నెంబర్ 8096004465. మీ యొక్క సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది.

సామాజిక మద్యమాల పట్ల జాగ్రత్తా.......

సామాజిక మద్యమాలైన ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని అన్నారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటికి స్పందిచవద్దు అని పేర్కొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

హాలియా,మార్చి2 (ప్రజాజ్యోతి): పేదల సంక్షేమ మే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం తిరుమలగిరి (సాగర్) మండల పరిధిలోని నాయకుని తండా, తిమ్మాయిపాలెంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం గృహ జ్యోతి పథకం అర్హులైన వారికి 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లులను వినియోగదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని చెప్పారు.ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాటపై కాంగ్రెస్ పార్టీ నిలబడి ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్ నాయక్, జిల్లా నాయకులు. గడ్డం సాగర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, లాలూ నాయక్, యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ముని నాయక్, హనుమా నాయక్, నాగేందర్ నాయక్, కొండల్, బీలు నాయక్,బిక్కు నాయక్,శివాజీ నాయక్, బిచ్యాలు నాయక్, నిమ్మ నాయక్, సాంబయ్య,ముని, సైదారావు, శ్రీను నాయక్, హనుమ, బాల, రమేష్, రంగ సాయి, పాండు, జవహార్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధన దిశగా విద్యార్థులు ఏర్పరుచుకోవాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ మార్చి 02(ప్రజాజ్యోతి): విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరుచుకుని లక్ష్య సాధన కోసం కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో లో కృష్ణవేణి హై స్కూల్ వారికోత్సవ వేడుకలు శనివారం కోలాహలంగా జరిగాయి. విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు, అనంతరం ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. 30 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలు అందిస్తున్న యశ్వంత్, నర్సిరెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదములు......మా






ప్రాంతంలో ఈ పాఠశాల పెట్టి తల్లిదండ్రులు చనిపోయిన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న వారికి అభినందనలు, విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కల్పించడానికి వార్తలు, పేపర్లు చదవడం ద్వారా జ్ఞానవంతులు అవుతారు. మార్కులు అనేటివి వస్తుంటాయి పోతుంటాయి వారి క్రమశిక్షణ నే రేపటి భవిష్యత్తుకు బంగారు బాసటగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ భూముల రక్షణ కొరకు జరిగే

# నిరాహార దీక్షను జయప్రదం చేయండి



భువనగిరి,మార్చ్ 2 (ప్రజాజ్యోతి): జిల్లాలోని వక్ఫ్ భూముల పరిరక్షణకై ఈ నెల 7 తేదీన కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్ష ను జయప్రదం చేయండి.ఎండి జహంగీర్ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనివారం రోజున భువనగిరిలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో యాదాద్రి,భువనగిరి వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కమిటీ సమావేశము జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండీ జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో వందలాది ఎకరాల వక్ఫోర్డు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని రక్షించడంలో ప్రభుత్వ,యంత్రాంగము వక్ఫ్ బోర్డు అధికారుల నిర్లక్ష్యము వహిస్తున్నారని దీనివల్ల కొంతమంది కబ్జాదారులు కోట్ల రూపాయల విలువ భూమిని కబ్జాలు,చేస్తున్నారని జిల్లా యంత్రాంగం ఈ భూములను రక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. జిల్లా లోని మైనార్టీలకు సంబంధించి ఉన్నటువంటి వక్ఫ్ బోర్డ్ కు సంబంధించిన అన్ని సమస్యలను,పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఏడో తారీఖున కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్ష చేపట్టనున్నట్లు అని తెలిపారు వర్క్ భూములను కాపాడంతోపాటు మైనార్టీల సామాజిక అవసరాలు మరియు అభివృద్ధి కొరకు వాటిని ఉపయోగించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎం ఏ ఇగ్బాల్,మాట్లాడుతూ జిల్లాలో చాలా చోట్ల పేద ముస్లిం మైనార్టీలు స్మశాన వాటికల కోసం ఇబ్బందులు పడుతున్నారని అనేక గ్రామాలకు స్మశాన వాటికలు లేవని కొన్ని చోట్ల ఉన్నప్పటికీ వాటిని కొంతమంది కబ్జాలు చేసి ఉన్నారని అన్నారు.

జిల్లాలోని చౌటుప్పల్ లక్కారం రామన్నపేట బీబీనగర్ నమాజ్ పల్లి మొగిలి పాక నాగారం కొలనుపాక సింగారం,ఇలా చాలాచోట్ల వివిధ రకాలైన సమస్యలు ఉన్నాయని జిల్లాలోని వక్ఫ్ భూముల పరిరక్షణకై ఈ నెల 7 తేదీన కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్ష ను జయప్రదం చేయండి,ఎండి జహంగీర్ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

శనివారం రోజున భువనగిరిలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో యాదాద్రి భువనగిరి వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కమిటీ సమావేశము జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండీ జహంగీర్ గారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో వందలాది ఎకరాల వక్ఫోర్డు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని రక్షించడంలో ప్రభుత్వ యంత్రాంగము వక్ఫ్ బోర్డు అధికారుల నిర్లక్ష్యము వహిస్తున్నారని దీనివల్ల కొంతమంది కబ్జాదారులు కోట్ల రూపాయల విలువ భూమిని కబ్జాలు చేస్తున్నారని జిల్లా యంత్రాంగం ఈ భూములను రక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు జిల్లా లోని మైనార్టీలకు సంబంధించి ఉన్నటువంటి వక్ఫ్ బోర్డ్ కు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఏడో తారీఖున కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్ష చేపట్టనున్నట్లు అని తెలిపారు వర్క్ భూములను కాపాడంతోపాటు మైనార్టీల సామాజిక అవసరాలు మరియు అభివృద్ధి కొరకు వాటిని ఉపయోగించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎం ఏ ఇగ్బాల్ మాట్లాడుతూ జిల్లాలో చాలా చోట్ల పేద ముస్లిం మైనార్టీలు స్మశాన వాటికల కోసం ఇబ్బందులు,పడుతున్నారని అనేక గ్రామాలకు స్మశాన వాటికలు లేవని కొన్ని చోట్ల ఉన్నప్పటికీ వాటిని కొంతమంది కబ్జాలు చేసి ఉన్నారని అన్నారు భువనగిరి పట్టణం సర్వే నెంబర్ 963.లో ఎకరం 18గుంటలు భూమిని అన్యాయం గా కాజేస్తున్నారని వాటిని కాపాడాలని అన్నారు. అంతే కాకుండ జిల్లాలోని చౌటుప్పల్ లక్కారం రామన్నపేట బీబీనగర్ నమాజ్ పల్లి మొగిలి పాక నాగారం కొలనుపాక సింగారం ఇలా చాలాచోట్ల వివిధ రకాలైన సమస్యలు ఉన్నాయని వీటన్నిటి పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం సామూహిక నిరసన దీక్షకు అధిక సంఖ్యలో మైనార్టీలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వేదిక కో కన్వీనర్ శేక్.హమీద్ పాష, ఎస్కే లతీఫ్,ఇక్బాల్ చౌదరి ఎండి గౌస్,ఎండి ఇబ్రహీం ఎండి మజార్,ముక్తార్ హుస్సేన్,యూసుఫ్,ఎండి ఇమామ్ పాషా,ఎండి జలాల్ అబ్దుల్, రెహమాన్,తదితరులు పాల్గొన్నారు వీటన్నిటి పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం సామూహిక నిరసన దీక్షకు అధిక సంఖ్యలో మైనార్టీలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో వేదిక కో కన్వీనర్ శేక్.హమీద్ పాష, ఎస్కే.లతీఫ్,ఇక్బాల్ చౌదరి ఎండి గౌస్,ఎండి ఇబ్రహీం ఎండి మజార్,ముక్తార్ హుస్సేన్, యూసుఫ్, ఎండి ఇమామ్ పాషా,ఎండి జలాల్ అబ్దుల్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు



## సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

మునగాల మార్చి 2 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆకస్మిక తనికి నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ను ప్రారంభించడం జరిగినది. ఈ ప్రజా పాలన సేవ కేంద్రాన్ని అందరూ వినియోగించుకోవచ్చని కలెక్టర్ అన్నారు.ఇట్టి కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.రమేష్ దీన్ దయాళ్ ,మండల తహశీల్దార్ వి. ఆంజనేయులు ,మండల పరిషత్ పర్యవేక్షకులు డి.విజయ లక్ష్మి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సందర్భంగా నివాళలర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ,మార్చి 02,( ప్రజా జ్యోతి ): మాజీ స్పీకర్, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి సందర్భంగా శనివారం మిర్యాలగూడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ), ఎంపీపీ న్యూ కలర్ సరళ హనుమంత్ రెడ్డి తో కలిసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యకములో మండల పరిషత్ ఉపాధ్యక్షులు అమరావతి సైదులు, ఎంపీటీసీలు ఇజ్రాయిల్,అరుణ, వి.రత్నకుమారి, సుజాత, వెంకటరమణ, వెంకటమ్మ, పద్మ, ఆకుమర్తి గణేశ్, కలమ్మ, దర్మ, వెంకటేశ్వర్లు, ఇస్లావత్ సుజాత, టి.సైదులు, కొ ఆప్షన్ బాషామియా, ఎంపీడీఓ యం.శేషగిరిశర్మ, తహసీల్దార్ ఎన్.హరిబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, ఎంఇఓ ఎం. బాలాజీనాయక్ తదితరులు ఉన్నారు.



క్యాంపు కార్యాలయంలో : మిర్యాలగూడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్లు, నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ప్రయాణిస్తే కఠిన చర్యలు

**ఎస్సై లక్ష్మీనర్సయ్య**

పాలక వీడు, మర్చి 2 (ప్రజాజ్యోతి): పరిమితికి మించి కూలీలను ఆటోలలో ఎక్కిస్తే డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని పాలకవీడు ఎస్సై లక్ష్మీనర్సయ్య తెలిపారు.శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రమాదకరంగా ప్రయాణించే ఆటో కూలీలను ఆపి ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు,కూలీలకు అవగాహన కల్పించారు.ప్రయాణికులు వివిధ పనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ప్రమాదకర రీతిలో ఆటోలలో,ట్రాక్టర్ లలో కానీ పరిమితికి మించి ప్రయాణించి ప్రమాదాల బారిన పడొద్దని హెచ్చరించారు.అట్టి వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు.



### పోటీపరీక్షలకు శిక్షణ ఇస్తూనే...

## తానూ రెండు ఉద్యోగాలు సాధించిన గుడ్ల శ్రీను

మిర్యాలగూడ,మార్చి 02, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలంలోని అలగడప గ్రామానికి చెందిన గుడ్ల శ్రీను తెలంగాణ గురుకుల బోర్డు ఇటీవలవెలువరించిన టీచర్స్ ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ ( జేయల్),తెలుగు (పిజిటి) టీచర్ వంటి రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సొంతం చేసుకున్నాడు. ఒకవైపు తెలుగు సాహిత్య విద్యార్థులకు పోటీ పరీక్షల కొరకు శిక్షణనిస్తూ తానూ గురుకుల పరీక్షలకు హాజరై అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ. తెలుగు, ఎంఫీల్ పూర్తి చేసిన తదనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీ.హెచ్. డీ. పూర్తిచేసి డాక్టరేట్ పట్టాను పొందారు.జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న శ్రీను ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికవ్వడం పట్ల వారి కుటుంబ సభ్యులు , మిత్రులు, అలగడప ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



## మానసిక వికాసానికి విద్యతోపాటు క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరం

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**భారత్ హైస్కూల్ లో "గ్రాడ్యుషన్ డే" అలరించిన ఆటపాటలు**





మిర్యాలగూడ, మార్చి 02, (ప్రజాజ్యోతి): విద్యార్థుల మేధస్సు పెంపొందించుకునేందుకు విద్యతోపాటు క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్స్ వద్దగల భారత్ హై స్కూల్ లో శనివారం"గ్రాడ్యుషన్ దే" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, జానీ లతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు ఆటపాటలతో సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో భారత్ హై స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ ఖాన్,డీన్ చాందిని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా సేవా కేంద్రం ఏర్పాటు



పాలక వీడు, మర్చి 2(ప్రజాజ్యోతి): పాలకవీడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అభయహస్తం 6 గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి, గృహజ్యోతి కి సంబందించి అన్నీ అర్హతలు కలిగియుండి లబ్ది చేకూరని లబ్ధిదారులు తేది: 02.03.2024 నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయములో పాలకవీడు నందు ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రం నందు తమ యొక్క ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్, గతం లో ప్రజా పాలన లో ఇచ్చిన రశీదు, మొబైల్ నెంబర్ తీసుకొని ప్రభుత్వ పని వేళలో మండల ప్రజా పరిషత్ కార్యాలయము అందజేయవలసినదిగా తెలియజేయడమైనది. గతంలో ప్రజాపాలన లో 6 గ్యారెంటీలకు అప్లై చేయనీ వారు ఇంకా ఎవరైనా ఉన్నట్లు అయితే వారు కూడా తమ యొక్క కొత్త దరఖాస్తులను ప్రజాపాలన సేవ కేంద్రంలలో అందజేయవలసినదిగా తెలియజేయడమైనది.

# రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు

హైదరాబాద్: రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ప్రభుత్వం సమకూరుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టుల(జేఎన్‌జే) హౌసింగ్ సొసైటీకి సంబంధించి ఇళ్ల స్థలాల అప్పగింతపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డితో జేఎన్‌జే ప్రతినిధులు చర్చించి ఒక రోడ్‌మ్యాప్‌తో తన దగ్గరకు వస్తే ఒక్క నిమిషంలో సంబంధిత ఫైలుపై సంతకం చేస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఏ సంస్థకు నామినేటెడ్ ఛైర్మన్ నియమించకుండా కేవలం మీడియా అకాడమీకే శ్రీనివాస్‌రెడ్డిని ఛైర్మన్‌గా నియమించామంటే తమ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో స్పష్టమవుతోందని అన్నారు. శుక్రవారం సాయంత్రం జేఎన్‌జేలో సభ్యులైన అన్ని పత్రికల, టీవీ మీడియాకు చెందిన ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు.

జేఎన్‌జేకు కేటాయించిన ఇళ్ల స్థలాల అప్పగింత ప్రక్రియ వంద రోజుల్లోగా మొదలుపెడతానన్న హామీని




అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీకి 16 ఏళ్ల కిందట కాంగ్రెస్ ప్రభుత్వమే నిజాంపేట, పేట్‌బషీరాబాద్‌లో 70 ఎకరాల స్థలాన్ని జేఎన్‌జేకు కేటాయించిందని ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఆ తరువాత జరిగిన పరిణామాలతో సొసైటీకి స్థలాన్ని అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినా గత ప్రభుత్వంలో ఈ తీర్పు అమలుకాలేదన్నారు. ఇప్పటి వరకు ఈ స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చామని వారు వివరించారు.హౌహౌఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన మిగిలిన జర్నలిస్టులకు కూడా స్థలాలు ఇచ్చే విషయంలో మీడియా అకాడమీతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తే వారికి కూడా స్థలాలను ఇస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యభద్రతా కార్డులతోపాటు ఇతర సమస్యలపైనా దృష్టిసారించామని తెలిపారు. సమావేశంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సీఎం ఆదేశాలకు అనుగుణంగా స్థలాల విషయంలో వెంటనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## ప్రజా పాలన సేవ ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

నడిగూడెం, మార్చి 2, ప్రజా జ్యోతి: తెలంగాణ ప్రజా పాలనలో దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగించేందుకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవ ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేక అధికారి డిఎఫ్ఓ సతీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, మహాలక్ష్మి గృహలక్ష్మి ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులను సవరణ చేసుకునేందుకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్య నారాయణ, తాసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ ,ప్రజా పాలన ఇన్చార్జ్ తదితరులు పాల్గొన్నారు.....




## సీఎల్పీ బిలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన జయ పాఠశాల విద్యార్థులు

కోదాడ టౌన్ మార్చి 2 (ప్రజా జ్యోతి): చుక్కా లక్ష్మీభాయ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర ర్యాంకులు సాధించిన జయ ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సతీమణి శ్రీమతి చుక్కా లక్ష్మీబాయమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన చుక్కా లక్ష్మీబాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో కోదాడ లోని జయ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అన్ని తరగతులలో 3,5,9 ర్యాంకులతోపాటు 100 లోపు 70 ర్యాంకులు సాధించినట్లు,పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి నుండి స్టేట్,10వ తరగతి నుండి స్టేట్ 3వ ర్యాంక్ సి. హెచ్. అక్షయ్,5వ ర్యాంక్ కె. హరిచరణ్,7వ తరగతి నుండి స్టేట్,9వ ర్యాంక్ నౌహియ ఫిరదౌసి విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపా రు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన అధ్యాపకులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు లు అభినందించారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి

కోదాడ టౌన్ మార్చి 2 ( ప్రజా జ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ దుద్దేళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు శనివారం కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కోదాడ ఆర్డీఓ ఆర్.సూర్య నారాయణ దుద్దేళ్ల శ్రీపాద రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శ్రీపాదరావు అసెంబ్లీ స్పీకర్ గా శాసన సభ కు వన్నె తెచ్చారని ఆయన సేవలను స్మరించారు. ఈకార్యక్రమంలో డిఏవో దేవకరుణ,సీనియర్ అసిస్టెంట్ సరస్వతి,శ్వేత, భవానీ,రాధిక ,సీసీ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండ శివాలయం హుండీ ఆదాయం 42,366 రూపాయలు





సంస్థాన్ నారాయణపురం, మార్చి 02, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండలోని స్వయంభు శంబులింగేశ్వర స్వామి (శివాలయం) హుండీ ఆదాయం 42, 366 వేల రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ భువనగిరి డివిజన్ పరిశీలకురాలు సుమతి తెలిపారు. శనివారం రోజు హుండీ ఆదాయాన్ని లెక్కింపు జరిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం లో కార్యనిర్వహణాధికారి చిట్టెడి వెంకటరెడ్డి, దేవాలయ అర్చకుడు శరత్ చంద్ర శర్మ, దేవస్థానం సిబ్బంది రాజు, పోలీస్ కానిస్టేబుల్ పరశురాములు, రాచకొండ మాజీ సర్పంచ్ నల్లబోతు భారతమ్మ, నాయకులు జగన్ మారయ్య యాదగిరి నరసింహ మహేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శివరాత్రి జాతర ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజులపాటు ఉత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.



## గాదె శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలి

**వర్ధంతి సభలో జూలకంటి**

మిర్యాలగూడ, మార్చి 02, (ప్రజాజ్యోతి): గాదే శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గాదె శ్రీనివాసరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని రామచంద్రపురం గాదె శ్రీనివాస్ రెడ్డి స్థూపం వద్ద పూలమాలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ ప్రాంతంలో ఎర్రజెండా నాయకత్వంలో పేదల పక్షాన అనేక పోరాటాలు శ్రీనివాస్ రెడ్డి సాగించార ని గుర్తు చేశారు. పార్టీ నిర్మాణం కోసం కృషి చేశారని చెప్పారు. పేదలకు భూ పంపిణీ చేయాలని అనేక ఉద్యమాలు సాగించి ఎంతో మంది పేదలకు ఇండస్థలాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నిరంతరం పేద ప్రజల పక్షాన ఉద్యమాలు జరిపి పార్టీ బలోపేతం కు పాటుపడ్డారన్నారు. ఆయన చేసిన ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, గాదె పద్మ, కోటి రెడ్డి, పగిడోజు రామ్మూర్తి, కోడి రెక్క మల్లయ్య, గోవర్ధనా, వెంకట్ రెడ్డి, గోవింద్ రెడ్డి, రామారావు,పాపా నాయక్, బిక్షం, కె.రమేష్, కృష్ణయ్య,నాగేంద్ర ప్రసాద్, పులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

**ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**

నల్లగొండ మార్చి 02(ప్రజాజ్యోతి): మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సి ఐ బి. డానియల్ కుమార్ హెచ్చరించారు. గతవారం రోజులుగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని శనివారం 30 మందిని కోర్టులో హాజరు పరచగా అందులో 8 మందికి జైలు ఇందులో ఐదుగురు వ్యక్తులకు రెండు రోజులు జైలు మరియు మిగిలిన ముగ్గురు వ్యక్తులకు ఒకరోజు జైలు , జరిమానా మరియు మిగిలిన 22 మంది వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. మొత్తం 30 మందికి గాను 25,500/- రూపాయల జరిమాన విధించారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఐ తో పాటు, ట్రాఫిక్ ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్లెల్లో కనిపించని.. ప్రత్యేకాధికారులు

**నెలలు గడుస్తున్నా కన్నెత్తి చూడని వైనం**

**పెనుభారంగా కార్యదర్శుల పరిస్థితి పాలన,**

**అభివృద్ధికి సహకరించడం లేదంటూ**

**ప్రజాప్రతినిధులు ఆరోపణలు**

**పట్టించుకోని జిల్లా అధికారులు**

నిడమనూరు, మార్చి 02(ప్రజాజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందనే ప్రభుత్వ సంకల్పాన్ని మండలంలో ప్రత్యేకాధికారులు నీరుగార్చి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు తెచ్చే పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీ పాలకవర్గం గడువు జనవరితో ముగియడంతో పల్లెల్లో ప్రత్యేకాధికారులను ప్రభుత్వం కేటాయించింది. తొలుత నాన్ గెజిటెడ్, గెజిటెడ్ అధికారులు కలిపి ప్రకటించినప్పటికి నాన్ గెజిలెడ్ అధికారుల వల్లన పరిపూర్ణ పాలనకు ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశంతో మొత్తం గెజిటెడ్ అధికారులపాలన పల్లెల్లో పాలన సరైన పద్ధతిలో కొనసాగిస్తారన్న ప్రభుత్వ సంకల్పానికి మండల గెజిట్ అధికారులు తూట్లు పొడిచే పరిస్థితి దాపురించిందనడంలో సందేహం లేదు. ప్రత్యేక గెజిట్ అధికారులను నియమించి నెల రోజులు అయినా గాని పల్లెల్లో అధికారులు కనిపించిన పాపాన పోలేదని మ అంటున్నారు.

అధికారులు ఎందుకు రావడం లేదని ఎవరైనా అడిగితే తమకు ఎన్నో పనులు ఉన్నాయని, ఆ పనులు పూర్తి చేశాకే కుదిరితే వస్తాం.. కుదరకుంటే రాలేమని చెపుతున్న సందర్భాలు కూడా లేకపోలేదు. వల్లెల్లో నిత్యం తాగునీరు, శానిటేషన్, వీధిలైట్లు, ఉపాధి హామీ పనులు, నర్సరీ పరిశీలన వంటి పనులు నిరంతరం పల్లెల్లో చేపట్టాల్సి ఉంది. వాటిని పర్యవేక్షించి చేయించాల్సిన బాధ్యత కూడా ప్రత్యేకాధికారులపై ఉంది. కాని ఏమి జరగడం లేదు. నెల రోజులు దాటినా గాని ఒకటి, రెండు రోజులు అది కూడా ఏడో తారీకున శానిటేషన్ ప్రారంభోత్సావానికి హాజరయ్యారు వచ్చిన పరిస్థితులు లేవు. కనీసం ప్రత్యేకాధికారులకు కేటాయించిన గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. మండల పరిధిలోని ఎర్రబెల్లి, జూలకంటి వారి గుడెం,ఎర్ర గూడెం, వేంపాడు, గగినేపల్లివారిగూడెం మార్లగడ్డ క్యాంపు ,గ్రామాల్లో నీటి సౌకర్యం లేక వారం నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని. ఒక వేళ వచ్చినా అర్ధరాత్రి, తెల్లవారు జామున మూడు గంటలకు నీరు వదులుతున్నారని, అడ్డుపెట్టుకోలేకపోతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని 29గ్రామాలకు ప్రత్యేక అధికారులను కేటాయించారు. శాఖాపురం , రాజన్నగూడెం, మార్లగడ్డ క్యాంపు గ్రామాలకు చెందిన ప్రత్యేకాధికారికి బోలేడన్ని పనులు ఉన్నాయంటూ వారి శాఖకు సంబంధించిన కూర్చుకుని బుకాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఇలా మండలంలోని ప్రత్యేకాధికారులు ఉన్నా గాని లేనట్లే అనిపిస్తుంది. వారికి ఎందుకు నియమించారో అర్థం కాని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక అధికారుల పనితీరుపై కొరడా ఝుళిపించి సక్రమైన పరిపాన అందించే విధంగా ప్రజలకట వారధిగా ఉండే విధంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# లారీ, కారు ఎదురుదురు ఢీ



గరిడేపల్లి మార్చి 02(ప్రజా జ్యోతి): లారీ, కారు ఎదురెదురుగా ఢీ కొని నలుగురు వ్యక్తులకు గాయాలు అయిన సంఘటన శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ కు చెందిన దీరావత్ సుధాన్ కుటుంబ సభ్యులు హుజూర్ నగర్ పట్టణంలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి సాయంత్రం మిర్యాలగూడ లోని తమ ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో రాయిని గూడెం గ్రామ శివారు వద్దకు చేరుకోగానే మిర్యాలగూడ నుంచి హుజూర్ నగర్ వైపు వెళ్తున్న లారీ, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు గాయ్యాలయ్యాయి. దీరావత్ సుధాన్, మంచ నాయక్ లకు తీవ్రంగా గాయాలు కాగా వారిని వెంటనే హుజూర్ నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన విషయమై ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

# మాదిగలకు గౌరవం, గుర్తింపు కోసమే పోరాటం

**ఈ నెల 6న ఎమ్మార్పీఎస్ పార్లమెంటరీ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**బోయ లింగస్వామి**

చౌటుప్పల్ మార్చి 2 ( ప్రజా జ్యోతి ) భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 6 న జరగనున్న ఎమ్మార్పీఎస్ పార్లమెంటరీ ముఖ్య కార్యకర్తల సమావేశంను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బోయ లింగస్వామి పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 న జరగనున్న ఎమ్మార్పీఎస్ పార్లమెంటరీ సమావేశముకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. మాదిగలకు విలువ, గౌరవం గుర్తింపు తేవడం కోసం గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ త్యాగం తో వర్గీకరణ అంశం అంతిమ దశకు చేరుకుందన్నారు. ఈ నెల 6 న భువనగిరి జిల్లా కేంద్రంలోని మద్ది నరసింహ రెడ్డి గార్డెన్ లో జరుగనున్న ఎమ్మార్పీఎస్ పార్లమెంటరీ నియోజకవర్గల ప్రత్యేక సమావేశంకు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

**మహిళా భద్రతకు ప్రథమ ప్రాధాన్యం. బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు సీపీ తరుణ్ జోషి ఐపిఎస్**



బీబీనగర్ మార్చ్ 2 (ప్రజాజ్యోతి ): రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు,సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్ గారు ఈ రోజు బీబీనగర్ పోలీసు స్టేషన్ సందర్శించి రికార్డులను పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని,ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం,చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్ కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నంబర్ కి. గానీ,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపిఎస్,భువనగిరి,ఏసిపి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

రామన్నపేట,మార్చి 02 ప్రజా జ్యోతి. భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు స్థానిక భువనగిరి ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ, సింగిల్విండో డైరెక్టర్ కన్నెకంటి



వెంకటేశ్వరాచారి కలిసి శాలువా కప్పి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపోశెట్టూరి బిక్షపతి, కోమ్ము యాదయ్య, ఏలురి రవి, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, గుండాల అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, సుర్వి హరిబాబు, శుభకోటి శశికృష్ణమాచారి, నూకల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న నల్లగొండలో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

మిర్యాలగూడ, మార్చి 02, (ప్రజాజ్యోతి): పలు డిమాండ్ల సాధన కోసం ఈనెల 17న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మాదిగ మాదిగ ఉపకులాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజి సైదులు కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో జిల్లా సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని, మాదిగ కులవృత్తిదారులకు 4000 పింఛన్ ఇవ్వాలని తదితర అనేక డిమాండ్ల సాధన కోసం సంఘం జిల్లా అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూక పొంగు కాశయ్య, మిర్యాలగూడ నియోజకవర్గం ఇంచార్జ్ బొజ్జ



హనుక్, జిల్లా నాయకులు కలకొండ సత్యం, బలుగూరి పోల్, పరిగి రంజిత్, అందుగుల లక్ష్మణ్, ఇంద్రపల్లి శ్రీనివాస్, వల్లంపు దాస్, కిరణ్ కుమార్, గద్దల సత్యం, కలకొండ ప్రభుదాస్, కొండేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

నార్కట్ పల్లి మార్చి 2( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మండల కేంద్రానికి చెందిన ప్రింట్ మీడియా%& ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, జర్నలిస్టుల న్యాయమైన కోరికలు, ఇళ్ల స్థలాలు, పిల్లల విద్యా సౌకర్యం, అక్రిడేషన్ ఏర్పాటుచేసి న్యాయం చేయాలని అక్కినపల్లి మాజీ ఎంపిటిసి కొమ్ము యాదయ్య శనివారం ఒక పత్రిక ప్రకటనలో అధికారులకు విజ్ఞప్తి చేశారు.





# ఉచిత విద్యుత్ బిల్లులు రానివారు

**మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలి**
**ఎంపీపీ గూడేపు శ్రీనివాస్**

హుజూర్ నగర్ మార్చి 02(ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ ప్రజలు ఉచిత విద్యుత్ పథకం అందని వారు తిరిగి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాసు కోరారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా పాలన సంబంధించి దరఖాస్తు ఫారాల జిరాక్స్ ను జత చేసి ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు రేషన్ కార్డు జిరాక్స్ విద్యుత్ బిల్లు జిరాక్స్ నెంబరు ఫారం పై నింపి మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అర్హులైన వారందరికీ గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు అందించబడుతుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద కుటుంబాలకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి భాస్కర్ సత్యనారాయణ ప్రసాద్ ఫణికుమార్ పాల్గొన్నారు.

# ఘర్షణలో కత్తితో దాడి... తీవ్ర గాయాలు

దామరచర్ల,మార్చి 02, ( ప్రజా జ్యోతి ): దామరచర్ల మండలంలోని తాళ్ల వీరప్పగూడెంలో శుక్రవారం రాత్రి దాయాదుల మధ్య జరిగిన ఘర్షణలో కత్తితో దాడి చేయడంతో శుద్ధ బోయిన శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ కథనం మేరకు సుద్ధ బోయిన శ్రీనివాస్ తన కొత్త ఇంటి నిర్మాణం కోసం తీసుకువచ్చిన ఐరన్ ను బజార్లో వేయగా అదే బజారులో ఉన్న సుద్ధ బోయిన పున్నయ్య కుమారుడు శ్రీనివాస్ ఐరన్ చూవ్వలు అడ్డుగా ఉన్నాయని శ్రీనివాస్ తో ఘర్షణ పడి తాటి ముంజలు కోసేందుకు ఉపయోగించే కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. 108 కి సమాచారం అందించడంతో బాధితున్ని హుటాహుటిన మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. బాధితుని భార్య ఎల్లమ్మ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. కాగా వారి కుటుంబాల మధ్య పాత కక్షలు మనసులో ఉంచుకొని ఈ దాడి జరిగినట్లు గ్రామస్తులు కొందరు పేర్కొంటున్నారు.

# అక్రమంగా నిల్వఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత

నడిగూడెం, మార్చి02, ప్రజా జ్యోతి: మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన 20 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ జి.అజయ్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో కుక్కడపు అచ్చయ్య తండ్రి రంగయ్య వయసు 62 సంవత్సరాలు వారి ఇంటి వద్ద సుమారుగా మధ్యాహ్నం 3 గంటల సమయంలో తనిఖీ చేయగా సుమారుగా 20 కింటాలు అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ పట్టుబడి చేయడం జరిగిందన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలం లో పిడిఎస్ బియ్యంను అక్రమంగా తరలించిన, నిల్వ చేసిన, వారి పైన చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# సింగిల్ విండో చైర్మన్‌గా... చేన్నగోని అంజయ్య గౌడ్

చౌటుప్పల్ మార్చి 2 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా చేన్నగోని అంజయ్య గౌడ్ ఎన్నికైన్నారు. ఈ మేరకు నియామక పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శనివారం చేన్నగోని అంజయ్య గౌడ్ కు అందజేశారు.అంతరం వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా చేన్నగోని అంజయ్య గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా చేన్నగోని అంజయ్య గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య,ఆకుల ఇంద్రసేన రెడ్డి, బోయ దేవేందర్,సుర్వి నరసింహ,పబ్బు రాజు, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బక్క శ్రీనాథ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, బొబ్బిళ్ళ మురళి, మొగుదాల రమేష్, రావుల స్వామి, అంతటి బాలరాజు,సందగళ్ల సతీష్, మాధవన్ శేఖర్ గౌడ్, చిట్టెం పల్లి శ్రీనివాస్ రావు, రాచకొండ భార్గవ్,తడక కిరణ్,ఆవుల యేసు,చింతల సాయిలు, ఎజాస్, కొండూరు వెంకన్న, గుండు మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.








# ప్రతిష్టకై ధ్వజస్తంబాల ఏర్పాటు

కోదాడ టౌన్ మార్చి 2 (ప్రజా జ్యోతి): పట్టణంలో ఏడు దశాబ్దాలుగా పట్టణ పరిసర ప్రాంత పూజలందుకుంటున్న శ్రీ కోదండరామ స్వామి బోలా లింగేశ్వర స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి తదితర దేవతా సముదాయంతో కూడిన కోదండ రామాలయం పునర్నిర్మాణము గావించుకుంది ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ ధర్మకర్తలు నాగు బండి లక్ష్మయ్య నాగు బండి రంగా నాగ బండి రంగనాదులు తెలిపారు ఈ నేల 16న శోభాయాత్రతో ప్రారంభమయ్యే ఉత్సవాలు 20వ తేదీన అన్ని దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్టతో కార్యక్రమం ముగుస్తుందన్నారు 16 నుండి 20 వరకు పట్టణంలోని నాగు వంటి రామ్మూర్తి నగర్ లో కకళ్యాణార్థం పలు హెూమాలు నిర్వహించబడునట్లు వారు తెలిపారు అదే విధంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆధ్యాత్మికవేత్తల ప్రవచనాలు పలువురి కళాకారుల కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రతిష్ట కోసం తెప్పించిన జీవద్వజస్తంభాలను శనివారం దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టకు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు కోదాడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# జీరో విద్యుత్ బిల్లులపై హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామాల మహిళలు

అనంతగిరి మార్చి 2(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పథకంలో భాగంగా మార్చి నెల నుండి జీరో విద్యుత్ బిల్లులు రావడంతో గొండ్రియాల గ్రామంలో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలలో గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లు వరకు ఫ్రీ కరెంటు ఇవ్వడం పేద కుటుంబాలకు కొంత భరోసా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీరో విద్యుత్ బిల్లు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రభుత్వ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామన్నపేట మార్చి 2 ప్రజా జ్యోతి: నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలోఆరు గ్యారంటీలు అమలులో బాగంగా మరో రెండు పథకాలు గృహ జ్యోతి, 200 యూనిట్స్ ఉచిత కరెంట్ మరియు ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ అమలు చేసినందుకు, నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ మండల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకట, రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు ఆకవరపు మధుబాబు ,మహమ్మద్ నాజర్, రాయిని రమేష్ ,సాల్వేర్ లింగం ,అయ్యాడపు నర్సిరెడ్డి, ఆముదా లక్ష్మణ్ ,గర్దాసు సురేష్ ,జిల్లా వెంకటేశం ,కోట సుధాకర్, బషీర్ దౌల ,కృష్ణ, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్ ,సొల్లేటి పాండురంగ చారి ,బైరగోని రమేష్, గంగాపురం శంకర్ ,పల్లెపు రవి ,బట్టే సంతోష్ కుమార్, మోటి మహేష్ ,కేసుదాసు ,ఉదయం ఉపేందర్ , తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో ఘనంగా డాక్టర్ రాజయ్య జన్మదిన వేడుకలు



రాజాపేట, మార్చి 2 (ప్రజా జ్యోతి): అందరిని కలుపుకుపోయే వ్యక్తిత్వం, అన్నా అంటే అండగా నిలిచే వ్యక్తిత్వం అంటూ తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ శాసనసభ్యులు, తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు, రాజన్న యువసేన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ఇంజా మహేష్ ఆధ్వర్యంలో శనివారం రాజాపేట లో ఘనంగా నిర్వహించారు., మహేష్ మాట్లాడుతూ.. దళితుల కోసం అనునిత్యం శ్రమించే, నాయకుడు, అన్న అని అంటే నేనున్నా అంటూ ధైర్యాన్నిచ్చే, రాజన్న, మన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో... నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. రాజపేటలో ప్రభుత్వ మరియు ప్రైవేటు హాస్పిటల్ లో... రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్.. శ్రీకాంత్, సిస్టర్, మానస, సిబ్బంది. రేణుక, ఇంజరాజు, చేర్యాల నరేష్, ఇంజ ఏసు, ఇంజ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు



రాజాపేట మార్చి 1 (ప్రజా జ్యోతి) జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు . ఈ కార్యక్రమంలో మహిళలపై బాలికలపై జరిగే లైంగిక దాడుల గురించి, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలో వారికి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ పిల్లలకు షీ టీమ్స్ గురించి, టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు పార్వతి, చంద్రకళ, భారతి, భాగ్యలక్ష్మి, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# రాయిని గూడెం సహకార సంఘం చైర్మన్‌గా జుట్టుకొండ సత్యనారాయణ



గరిడేపల్లి మార్చి 02(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం పిఏసిఎస్ చైర్మన్ గా శనివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన జుట్టుకొండ సత్యనారాయణ (జె.ఎస్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 2వ తారీఖున బిఆర్ఎస్ కు చెందిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముప్పారపు రామయ్య పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, ఓటింగ్ నిర్వహించారు. కాగా చైర్మన్ పై అవిశ్వాస ఫలితాన్ని వెల్లడించవద్దని హైకోర్టు ఆర్డర్ ఇవ్వడంతో అవిశ్వాస ఫలితాన్ని అధికారికంగా వెల్లడించలేదు.ముప్పారపు రామయ్య వేసిన పిటిషన్ ను ఫిబ్రవరి 27న విచారించి పిటీషన్ ను కొట్టివేస్తూ హైకోర్టు ఆర్డర్ ఇచ్చింది. దీంతో శనివారం చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. చైర్మన్ ఎన్నుకునే సమావేశానికి 9మంది డైరెక్టర్లు హాజరు కాగా జుట్టు కొండ సత్యనారాయణ ఒక్కడే నామినేషన్ వేశాడు. దీంతో జుట్టుకొండ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డిసిఓ పద్మ ప్రకటించారు.అనంతరం ఆయనకు ఎన్నికైనట్లు ధృవపత్రాన్ని ఆమె అందించారు.ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పిఏసిఎస్ ను అభివృద్ధి చేస్తానని, గత బిఆర్ఎస్ చైర్మన్,నాయకులు పిఏసిఎస్ ను భ్రష్టు పట్టించారన్నారు.తన ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,నాయకులకు డైరెక్టర్లకు ఆయన ధన్యవాదలు తెలిపారు.

# గృహజ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



రామన్నపేట మార్చి 2 ప్రజా జ్యోతి: యాదాద్రిభువనగిరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఐ.శ్రీనాథ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పథకాన్నిహా ప్రజలుహా సద్వినియోగం చేసుకోవాలనిహాయాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈహా ఐ.శ్రీనాథ్హా తెలిపారు.శనివారం మండల కేంద్రంలోహాగృహ జ్యోతి పథకం ద్వారా మంజూరైన ఉచిత విద్యుత్హాజీరోహాబిల్లును వినియోగదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ జ్యోతి జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, జాబితాలో పేర్లు రానివారి కోసం ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలు రూపొందిస్తున్నదని తెలిపారు. గృహజ్యోతిహాపథకానికి కావాల్సిన పత్రాలు ఉండి జీరోబిల్లు రానివారు సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలోహాఫుడ్ సెక్యూరిటీ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ బిల్లుతో ప్రజాపాలన పోర్టల్ లోహానైన వివరాలు నమోదు చేసి రసీదును పొంది ఎలక్ట్రిసిటీ ఏఈ కార్యాలయంలో, రెవిన్యూహాకార్యాలయంలో ఇచ్చినచో విద్యుత్ బిల్లును సవరించి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆయన వెంట చౌటుప్పల్హాడిఈ బి.విజయభాస్కర్ రెడ్డి, ఏడిఈ నరేశ్ కుమార్ రెడ్డి ,ఏఈ జోగులహానరసింహ, ఏఏఓ మోసిన్, జేఏఓ పి.శ్రీనివాస్ , సిబ్బంది పీ వేణు, ఎండి చాంద్, యాదగిరిహాతదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలు మరువ లేనివి

**మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి**

హాలియా మార్చి2 (ప్రజాజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని హాలియా మున్సిపల్ ఫోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అన్నారు.శనివారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో శ్రీపాదరావు 87వ జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీపాదరావు చేసిన సేవలు మరువలేనివని అన్నారు.సర్పంచి స్థాయి నుండి రాష్ట్ర శాసనసభ స్పీకర్ స్థానాన్ని నిర్వహించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ మున్వర్ అలీ,మున్సిపల్ మేనేజర్ ఎంఏ రషీద్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత విద్యుత్ పథకం చారిత్రాత్మకం

**జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్**



హాలియా,మార్చి2(ప్రజా జ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఒకటి గృహజ్యోతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం దేశంలోనే చారిత్రాత్మకమని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ అన్నారు.శనివారం అనుముల మండల పరిధిలోని నాయుడుపాలెం గ్రామంలో ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. 200 వందల యూనిట్ల విద్యుత్ వాడకం వినియోగదారులకు జీరో బిల్లులను అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సువర్ణ పరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలతో పాటు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అమవాస్,సర్దార్ నాయక్,కిరణ్ కుమార్,మదన్ రెడ్డి, విశ్వేశ్వరరావు,విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కడారి బిక్షమయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి

అడ్డగూడూరు మార్చి 2 ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడుర్ మండలం మానాయికుంట గ్రామంలో %దీ=ా% పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కడారి లింగమల్లు తండ్రి కడారి చిన్న బిక్షమయ్య దశ దిన కర్మకు కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన గాదరి కిశోర్ కుమార్ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే %దీ=ా% పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామ కృష్ణ రెడ్డి వారి వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు



# గుడిబండలో నూతన మసీదు ప్రారంభం



కోదాడ రూరల్ మార్చి 2 (ప్రజా జ్యోతి): కోదాడ మండలం గుడిబండ గ్రామంలో శనివారం నూతన మసీదును ముస్లిం పెద్దలు హజ్రత్ మౌలానా ముఫ్తి తజ్మహల్ హుస్సేన్ కాశ్మీ, హజ్రత్ మౌలానా అబ్దుల్ ఖాదర్ రషీద్, అలహాజ్ మహమ్మద్ జాన్ షరీఫ్,ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు సామూహిక ప్రార్ధన చేసుకోవడానికి ఈ నూతన మసీదు ద్రోహదపడుతుందన్నారు. మసీదులో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వాలు కృషి చేయాలని ఈ సందర్భంగా మత పెద్దలు కోరారు. హలీం మౌలానా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీం షరీప్, అల్తాఫ్ హుస్సేన్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ లంకెల అలివేలు మంగమ్మ, బహుద్దిన్ , హసన్ వలి ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన ఆగ్రోస్ యూనియన్

యాదాద్రి(వలిగొండ)మార్చి 02(ప్రజాజ్యోతి న్యూస్): మండల పరిధిలోని నాగారం చెందిన కదిరేణి సురేష్ వాళ్ళ నాన్న అనారోగ్యంతో మరణించగా వలిగొండ ఆగ్రోస్ యూనియన్ తరపున 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. అదేవిధంగా , బూడిద శేఖర్ వాళ్ళ అమ్మ కొద్ది



రోజుల క్రితం మరణించగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సుక్కకిషన్,గోపగోని వినోద్, బుడద భాస్కర్, పల్లెర్ల మధు ,పబ్బు శివ ,పసునూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గుట్ట చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా ఏ నాగిరెడ్డి

రామన్నపేట మార్చి 2 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామం లో మల్లన్న గుట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) బ్రహ్మోత్సవాలు భాగంగా శనివారం ధర్మాదాయ శాఖ



అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మల్లన్న గుట్ట ఉత్సవ కమిటీ చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్గా ఏ నాగిరెడ్డిని నియమించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా శనివారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి స్వామివారి లగ్న నిశ్చయము కావించి మల్లికార్జున స్వామి అనుమతి అధికారికంగా తీసుకోబడింది. ఈ లగ్న నిశ్చయ కార్యక్రమం బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి , చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఏ నాగిరెడ్డి, ఆలయ పూజారి శశిదర్ దీక్షితులు ఆధ్వర్యంలో నిర్ణయించడం జరిగింది. అనంతరం పురోహితులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామనిహాతెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యేహా వేముల వీరేశం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కూలి బంద్ ప్రకటించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి**

అడ్డగూడూర్ మార్చి 2 ప్రజా జ్యోతి న్యూస్ ః: అడ్డగూడూరు మండలం గట్టుసింగారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి వ్యవసాయ కూలీల సమస్యలను అధ్యయనం చేసి అనంతరం కూలీలందరికీ సంఘ సభ్యత్వం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కూలీల పొట్ట కొడుతుందని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ఎలాంటి ఉపాధులు లేక వివిధ గ్రామాలకు పనుల కోసము వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వెలిబుచ్చా. అదే విధంగా చాలామంది పట్టణాల్లో నివసిస్తున్న పేదలకు ఇల్లు ఇండ్ల స్థలాల సమస్య చాలా పెద్ద ఎత్తున ఉన్నదని వారందరికీ ప్రభుత్వ భూమిని 150 గజాల చొప్పున పంపిణీ చేయాలని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తానన్న ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వల్లంభట్ల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు జిల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు



## నేడు వెల్లంకిలో బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం



రామన్నపేట,మార్చ్02 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ బ్యాడ్మింటన్ కోర్టును బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణ దాత ఎడ్ల నరేందర్ రెడ్డి తన సొంత నిధులతో మిర్యాల రఘు తండ్రి నాగార్జున ఇంటి వద్ద నిర్మించారు. ఈ బ్యాడ్మింటన్ కోర్టును గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## మూడు ఉద్యోగాలు సాధించిన చిలుకూరు వాసి

**మూడు ఉద్యోగాలు పొందిన ఆదినారాయణ**



చిలుకూరు : మార్చి 2 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకుల ఉద్యోగ పరీక్ష ఫలితాల్లో చిలుకూరు గ్రామం కు చెందిన గండు ఆదినారాయణ మూడు ఉద్యోగాలు సాధించారు. పీజీటీ, టీజీటీ, జూనియర్ లెక్చరర్లకు ఎంపికైనారు. జూనియర్ లెక్చరర్ ఉద్యోగంలో చేరేందుకు నిర్ణయించుకున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆదినారాయణను గ్రామస్తులు అభినందించారు

## మండల పరిషత్‌లో ప్రజా పాలన హెల్ప్ డెస్క్

**చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్**

చిలుకూరు : మార్చి 2 (ప్రజాజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రజాపాలన హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తులపై ఎలాంటి ఫిర్యాదులు ఉన్న వాటిని తక్షణమే పరిష్కారం చేసేందుకు మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఫిర్యాదుదారులు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఇబ్రహీం, సూపరింటెండెంట్ ప్రతాప్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, టైపిస్టు పద్మజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## పోలియో రహిత సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి: డాక్టర్ లక్ష్మీ ప్రసన్న

అనంతగిరి మార్చి 2(ప్రజా జ్యోతి): పోలియో రహిత సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. శనివారం త్రిపురవరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. నేటి నుండి 4,5 తేదీలలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నేటి ఆదివారాన్ని పోలియో దినంగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అన్ని గ్రామాలలో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల వయసు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి తల్లిదండ్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని గ్రామాలలో ఉన్న అధికారులను సమన్వయం చేసుకుంటూ,ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. పోలియో చుక్కలపై ఎలాంటి అవాంతరాలు కలిగిన చిన్నారుల తల్లిదండ్రులు వెంటనే ఆరోగ్య కార్యకర్తలను ఆశా కార్యకర్తలను సంప్రదించాలని కోరారు. గ్రామాలకు పట్టణాలకు ప్రయాణం చేస్తున్న వారు అందుబాటులో ఉన్న పోలియో కేంద్రాలను సందర్శించి చిన్నపిల్లలకు చుక్కలు వేయించాలన్నారు. పిల్లలకు జలుబు,దగ్గు, అతిసారం,నీళ్ల విరోచనాలు,నీరసం లాంటివి ఉన్నా సరే పోలియో చుక్కలు వేయించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళావతి,విజయ్ కుమార్,మహేష్, కృష్ణమూర్తి, శైలజ, శీదేవి, విజయ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 11 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

మఠంపల్లి మార్చి 02 ప్రజా జ్యోతి: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో ఓ ఇంట్లో నిల్వ ఉన్న శనివారం రాత్రి సుమారు 08.00 గంటల సమయంలో మట్టంపల్లి ఎస్సై కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు గుండ్లపల్లి గ్రామం నందు ఒక గదిలో అక్రమంగా నిలువ ఉంచిన 11 క్వింటల్ రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తి అయిన తవనం శ్రీనివాస్ రెడ్డి తండ్రి కోటి రెడ్డి అను వ్యక్తి పై మఠంపల్లి ఎస్సీ రామాంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## మాజీ ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు

రామన్నపేట మార్చి 2 ప్రజా జ్యోతి: బీజేపీ సీనియర్ నాయకులు, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ను పుట్టినరోజు సందర్భంగా గౌడ సంఘం నాయకులు గౌడ సేన జాతీయ అధ్యక్షులు పరిటాల రవి, జై గౌడ రాష్ట్ర కార్యదర్శి కొండ మల్లేశం గౌడ్,శనివారం భువనగిరి యమ్ యన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో శాలువలతో సన్మానించిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## భీమనపల్లి ఇళ్లల్లో చోరీ

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి): మండలంలోని భీమనపల్లిలో తాళాలు వేసిన ఇళ్లను ఆదునుగా చూసిన దొంగలు తాళాలు విరగ్గొట్టి చోరీకి పాల్పడ్డ సంఘటన భూదాన్ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకొంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దోనకొండ అండాలు ఇంటికితాళం వేసి ఊరికివెళ్లింది, స్వప్న ఇంటికి తాళం వేసి పోచంపల్లికి వచ్చి కూలీనాలీ చేసుకొంటూ ఇక్కడే ఉంటుంది. అదేవిధంగా కప్పలి సత్యనారాయణ, గంగదేవి రాజు ఇంటికి తాళాలు వేసి హైదరాబాద్లో ఉంటున్నారు. కాగా గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. అండమ్మ ఇంట్లో బీరువాలో పట్టాదారు పాసుపుస్తకాన్ని ఎత్తుకెళ్లారు. మిగతా ఇళ్లలో మాత్రం ఎలాంటి వస్తువులు చోరీ కాలేదు. శనివారం తలుపులు తెరిచి ఉండటంతో బాధితులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో ఎస్ఐ భాస్కర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. ఎలాంటి వస్తువులు పోలేదని ఎస్ఐ తెలిపారు.

## ఇబ్రహీంపేట వాసికి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు



హాలియా,మార్చి2(ప్రజాజ్యోతి) : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట మొదటి వార్డుకు చెందిన జబ్బు మధు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సాహిత్యంలో రాణి రుద్రమదేవి అనే అంశం పై పిహెచ్ డి చేస్తూ పోటీ పరీక్షలు ప్రిపేర్ అవుతున్నాడు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గురుకుల జూనియర్ లెక్చరర్, పిజిటి ఉద్యోగాలు పొందాడు. ఒకే విడతలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో ఆయన తల్లిదండ్రులు,మిత్రులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.